ఊపందుకున్న వైఎస్సార్ సీపీ ప్రచారం



15వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ఎన్నికలకు సమయం సమీపించడంతో వైఎస్సార్ సీపీ ప్రచారం ఊపందుకుంది. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ రేపాల రమాదేవి ఆధ్వర్యంలో మహిళలు హారతులతో కాసు మహేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఇంటికీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మేలు గుర్తు చేస్తూ లబ్ధి పొందిన పథకాల గురించి వివరిస్తూ ప్రచారాన్ని ముందుకు సాగించారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, నర్సరావుపేట ఎంపీగా డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాసుకు ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిన వివరాలను ప్రజలకు తెలుపుతూ ప్రచారాన్ని ముందుకు సాగించారు. నర్సరావుపేట పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు.

వాసవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు : పట్టణంలోని జానపాడు రోడ్డులో ఉన్న వాసవీ అమ్మవారి దేవాలయాణ/ఁణ శుక్రవారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం నుంచి నేరుగా 15వ వార్డుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, నర్సరావుపేట పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు, డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, భవనాశి యల్లారావు, ఎండీ గఫార్, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాలువాయి జంక్షన్‌లో తనిఖీలు



రెంటచింతల: మే 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి మండలంలోని పాలువాయి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాలను, చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సుల్లో కూడ సోదాలు చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్ల సమయంలో వాహనాలలో పరిమితికి (రూ.50 వేలు) మించి నగదు తీసుకువెళ్లరాదన్నారు. అక్రమ మద్యం, భారీగా బంగారం, వెండి వస్తువులు తరలింపును నియంత్రించేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు కూడా గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎన్నికల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.

నేడు మాచర్లలో వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం

కారెంపూడి: వడియరాజుల (వడ్డెర్ల) ఆత్మీయ సమ్మేళనం మాచర్ల మానుకొండ కల్యాణ మండపంలో శనివారం జరుగుతుందని సమాశానికి నియోజకవర్గంలోని అందరూ హాజరు కావాలని వైఎస్సార్‌సీపీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నాయకులు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఎంఎల్‌సీ చంద్రగిరి ఏసురత్నం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ దేవళ్ల రేవతి పాల్గొంటారిని పేర్కొన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కొమెర పిచ్చెయ్య, నాయకులు బత్తుల బైరాగి వర్మ, ఇరికెదిండ్ల లాజర్, కొమెర అంకారావు, చల్లా శ్రీను. వల్లెపు పెద వెంకటేశ్వర్లు, బత్తుల చిన అంజి, వల్లెపు గోవిందరాజు, సూరె వెంకటేశ్వర్లు, బత్తుల సంజీవరావు, ఓర్సు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వడ్డెరుల ఆత్మీయ సమావేశం

మాచర్ల: రాష్ట్రంలో వడ్డెరులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వడ్డెర సంఘ నాయకులు పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి వడ్డెరులపై ఉందన్నారు. శనివారం మానుకొండ కళ్యాణ మండపంలో వడ్డెరుల ఆత్మీయ సమావేశం సందర్భంగా నియోజక వర్గానికి చెందిన వడ్డెరలు పలు మండలాల్లో పర్యటించి మాచర్లలో జరిగే ఆత్మీయ సమావేశానికి రావాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకివచ్చిన సీఎం జగన్ ఆసియా ఖండంలో పెద్ద మిర్చి యార్డు చైర్మన్‌గా వడ్డెర ఏసురత్నంకు అవకాశం కల్పించి ఆ తరువాత ఆయనను ఎంఎల్‌సి చేశారన్నారు. దేవళ్ళ రేవతిని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారన్నారు. సీఎం జగన్‌ను మళ్ళీ సీఎం చేసుకునేందుకు అందరం ఏకమై ఆత్మీయ సమావేశంలో తీర్మానం చేద్దామన్నారు. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ఎంఎల్‌సి ఏసురత్నం, దేవళ్ళ రేవతి, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్ తన్నీరు ధర్మరాజ్‌తో పాటు వడ్డెర సంఘ నాయకులు ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారన్నారు. శనివారం ఉదయం 11 నుంచి 2గంటల వరకు మానుకొండ కళ్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సదస్సుకు వడ్డెర తరలిరావాలన్నారు.

భవన నిర్మాణాలకు ఉత్తమం భారతి సిమెంట్

చిలకలూరిపేట: భవన నిర్మాణాలు శాశ్వతమైనవని, నిర్మాణం కోసం ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారు చేయబడిన నాణ్యమైన సిమెంటును ఎంపిక చేసుకోవాలని భారతి సిమెంట్స్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ పూల సురేష్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్.భవానీశంకర్ సూచించారు. పట్టణంలోని అబ్దుల్ మోమిన్ ఎంటర్ ప్రైజెస్ సహకారంతో భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం భవన నిర్మాణ మేస్త్రీలు, కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరిజ్ఞానంతో తయారైన భారతి సిమెంట్‌తో కట్టడాలు పూర్తి నాణ్యతతో దీర్ఘకాలం మన్నేందుకు దోహదపడుతుందన్నారు. సదస్సుకు హాజరైన మేస్త్రీలు, కార్మికులకు రూ. లక్ష చొప్పున ఉచిత బీమా సదుపాయం కల్పించిన బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ మోమిన్ ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంచిని గుర్తుంచుకుని ఓటు వేయండి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి పిన్నెల్లి రాములమ్మ



చింతపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పీఆర్కే తల్లి రాములమ్మ, పార్టీ నాయకులు

కారెంపూడి: మీకు జరిగిన మంచిని గుర్తుంచుకుని ఓటు వేయాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లి జివ్వాజి నాగమణి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మీకే కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు రామకృష్ణారెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం వారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆంజనేయస్వామి, అమరలింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం పడమర గడ్డ నుంచి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డిని, ఎంపీగా అనిల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుంటే ఇప్పుడు చేసిన మేలు కన్నా రెట్టింపు చేస్తారని మహిళలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పంగులూరి హైమావతి, ఎంపీటీసీ వేంపోగు నిర్మల, ఎంపీపీ బొమ్మిన సావిత్రి, క్రోసూరు సైదమ్మ, పంగులూరి రామకృష్ణయ్య, ఉన్నం గిరి, బొట్లగుంట రామారావు, ఉన్నం మల్లయ్య, నాగేశ్వరరావు, వసంత కొండ, ఉన్నం శంకర్, మాగంటి వీరసైదులు, లంకా నాగేశ్వరరావు, సూరె శ్రీనివాసరావు, సూరె వెంకటేశ్వర్లు, సూరె వెంకటేశ్వర్లు, అలుగునూరి అమరయ్య, మోషే, సూరె వెంకయ్య, ఉన్నం నాగేశ్వరరావు, వేంపోగు అచ్యుతరావు, పాలెపోగు దాసు తదితర గ్రామ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి దోర్నాల సాంబిరెడ్డి, బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్,అల్లు వెంకటేశ్వరరెడ్డి, బొంకూరి నాగేశ్వరరావు, షేక్ మీరా ప్రచారంలో పాల్గొన్నారు.

జగనన్నని గెలిపించండి



దాచేపల్లి : సంక్షేమ ప్రధాత జగనన్నని మరోసారి సీఎం చేసేందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు పిలుపునిచ్చారు. దాచేపల్లిలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పున్నారావు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్‌కుమార్ యాదవ్‌ని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ చాట్ల క్రాంతికుమార్, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరుపోగు రాజశేఖర్, నాయకులు బండ్ల ఏసుపాదం, కొమ్ము బుజ్జి, బండ్ల యాకోబు, బండ్ల దిబ్బయ్య, బండ్ల మరియదాసు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైరు చోరీ

నాదెండ్ల: గణపవరం కుప్పగంజివాగు సమీపంలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న రెండు 500 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో విలువైన సామాగ్రి చోరీకి గురైంది. ఈ మేరకు ఎత్తిపోతల పథకం ఆయకట్టుదారుల అభివృద్ధి సంఘం అధ్యక్షులు బొప్పూడి రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్ల లో ఉన్న విలువైన కాపర్‌వైర్లు, కాపర్ బద్దలు చోరీకి గురయ్యాయన్నారు. చోరీ చేసే సమ యంలో విలువైన ఆయిల్ నేలపాలై వృథా అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు నిర్వహించినట్లయితే రూ.2 లక్షల మేర ఖర్చవుతుందని తెలిపారు.

బ్రహ్మరథం పట్టిన ముటుకూరు ప్రజలు

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ముటుకూరు ప్రజలు తమ మద్దతు తెలియజేస్తూ వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలకు బ్రహ్మరథం పట్టిన ఘటన శుక్రవారం జరిగింది. మేజర్ గ్రామ పంచాయితీ అయిన ముటుకూరు టీడీపికి కంచుకోటగా నిలిచేది. నేడు అన్ని సామాజిక వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తీరు అబ్బురపరిచింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంత్రం ప్రారంభమైన ప్రచార పర్వానికి గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు సైతం పాల్గొని జై జగన్ జై పీఆర్కే, జై అనిల్ అన్న అంటూ నినాదాలు చేస్తూ తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ వంటి నూతన నిర్మాణాలను రూ. 3కోట్ల వ్యయంతో నిర్మించటంతో గ్రామ రూపురేఖలు మారాయి. కోట్లాది రూపాయలు నేరుగా సంక్షేమ పథకాల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరటంతో ప్రజలు తమ మద్దతు వైఎస్సార్ సీపీ వైపే ఉంచారని ప్రజలే పేర్కొనడం హర్షించదగిన విషయమన్నారు. నియోజక వర్గంలో ఎక్కడికి వెళ్ళినా స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి వైఎస్సార్‌సీపీ మరోసారి గెలుస్తుందని, తప్పక జగన్ సీఎం అవుతారని తెలపడం, మాచర్ల నియోజక వర్గంలో ప్రభుత్వ విప్ పీఆర్కే చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా మే 13న వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తామని హర్షధ్వానాల మధ్య కేకలు వేసి చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు.



నడికుడి ఎస్‌బీఐ బ్యాంక్‌లో పింఛన్ నగదు కోసం పడిగాపులు కాస్తున్న దృశ్యం



నారాయణపురంలోని ఓ దుకాణం వద్ద పింఛన్ నగదు కోసం నిలబడిన వృద్ధులు

మండుటెండల్లో పండుటాకులు విలవిల

- పింఛన్ డబ్బుల కోసం అవ్వాతాతల అవస్థలు
- నగదు విత్‌డ్రా కోసం బ్యాంకుల వద్ద ఇబ్బందులు

ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారగానే ఇంటికి వలంటీర్ వచ్చి చేతిలో పెట్టే ఆ మూడువేలే వారికి జీవనాధారం..బిడ్డలు దూరంగా ఉద్యోగాలు చేసుకుంటున్నా సొంత ఊర్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూ వచ్చే పింఛను డబ్బుల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తుంటారు. తమకు మందులకో..నెలవారీ పచారీ సామాన్లకో అక్కరకు వస్తాయనుకునే అవ్వాతాతలు ఈనెల కూడా పింఛన్ కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. బ్యాంకుఖాతాల్లో వేయడంతో వారిని విత్‌డ్రా చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు.


దాచేపల్లి: పచ్చ ముఠా పన్నాగాలకు అవ్వాతాతల ముఖాలు మాడిపోతున్నాయి. చంద్రబాబు అండ్ గ్యాంగ్ చేసిన దుర్మార్గమైన పనులకు అవ్వాతాతలు మండుటెండల్లో విలవిలాడిపోతున్నారు. పింఛన్ నగదు కోసం అవ్వాతాతలు శుక్రవారం కూడా బ్యాంక్‌లకు, బీసీ పాయింట్లకు వెళ్లారు. భగభగ మండుతున్న భానుడి ప్రతాపానికి అవ్వాతాతాలు తల్లడిల్లిపోయారు. వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ నగదు కోసం ఆటోల ద్వారా బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. గంటల తరబడి బ్యాంక్‌ల వద్ద నిలబడి అలసిపోయారు. బ్యాంక్‌ల వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం కనీస చర్యలు చేపట్టకపోవటంతో ఇబ్బందులు పడ్డారు.



పింఛన్ నగదు కోసం నడికుడి యూనియన్ బ్యాంక్ వద్దకు ఆటోలో వచ్చిన వృద్ధురాలు

పింఛన్ నగదు అప్పులకు జమ : పింఛన్‌దారుల పింఛన్ నగదును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో కొత్తచిక్కులు వచ్చాయి. బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్న పింఛన్ దారుల ఖాతాల్లోని నగదును అప్పులు కింద జమ చేసుకుంటున్నారు. అప్పులున్న వారి ఖాతాలను హోల్డ్‌లో పెట్టడంతో పింఛన్ నగదు వారి చేతికి రావటంలేదు. దీంతో పింఛన్ దారులు ఇబ్బందులు పడుతున్నారు.


అల్లాడిపోతున్నాం



జగనన్న సీఎం అయిన తరువాత పింఛన్ కోసం మేము ఏ రోజు ఇబ్బందిపడలేదు. తెల్లవారకముందే పింఛన్ డబ్బులు మా చేతిలో పెట్టారు. ఇప్పుడు పింఛన్ డబ్బులు మాకు ఇవ్వకుండా బ్యాంకు ఖాతాల్లో వేశారు. గంటల తరబడి బ్యాంకులో నిలబడి పింఛన్ డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి తీసుకువచ్చారు. ఎర్రటి ఎండకు ఇంటి వద్ద నుంచి రాలేక అల్లాడిపోతున్నాం. మేము పడుతున్న ఇబ్బందులు పగవారికి కూడా రాకూడదు. జగనన్న మా గురించి ఒక్కసారి ఆలోచన చేసి మళ్లీ ఇంటికే పింఛన్ ఇచ్చేలా చూడాలన్నా.

– నల్లబోతుల వెంకటేశ్వర్లు, దివ్యాంగుడు


చచ్చిపోతానని అనుకున్నా



బ్యాంకుల్లో పింఛను ఇస్తారని చెబితే ఇంటి నుంచి బయటకు వచ్చా. ఎండ ఎక్కువగా ఉండటంతో సొమ్మసిల్లి కిందపడ్డాను. కాసేపు ఊపిరి ఆడకపోవటంతో చచ్చిపోతానని అనుకున్నా. మా పిల్లలు గమనించి నన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. కొంతసేపటి తరువాత బ్యాంక్ వద్దకు తీసుకువెళితే నా ఖాతాకి కేవైసీ చేయలేదని పింఛన్ ఇవ్వలేదు. ఈ వయస్సులో మాకు ఈ దుస్థితి ఏమిటి. జగన్ బాబు దేవుడిలా చూసుకుంటూ మాకు పింఛన్ ఇస్తున్నారు. కొంతమంది దుర్మార్గులు మా పింఛన్ మా చేతికి అందకుండా కుట్రలు చేయటం మంచిది కాదు.

–షేక్ జైనాబీ

మాకీ గతి పట్టించిన వాళ్లని దేవుడు క్షమించడు



రెండు నెలల క్రితం వరకు వలంటీర్ వచ్చి ఇంటి వద్దే పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు వలంటీర్లతో పింఛన్లు ఇవ్వటానికి వీలులేదని చెప్పి పింఛన్ ఇవ్వకుండా చేసి మాకు ఇబ్బందులు పెట్టారు. నా బిడ్డ జగన్ మాకు ఏ లోటు లేకుండా ఇంటికే పింఛన్ పంపించారు. మా పింఛన్ మాకు రాకుండా మమ్మల్ని రోడ్లపై తిప్పుతున్న వారిని దేవుడు క్షమించడు. నా బ్యాంకు ఖాతాకి కేవైసీ చేయకపోవటంతో పింఛన్ నగదు ఇవ్వలేదు. అయ్యా మాకు మళ్లీ వలంటీర్ల ద్వారానే పింఛన్ ఇంటికే వచ్చి ఇచ్చేలా చేయండయ్యా.

– ఆవుల నూకలమ్మ

మళ్లీ వచ్చేది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే

గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తారని, వెంటనే తిరిగి ప్రతి వలంటీర్ వారి పరిధిలో ఉన్న పింఛన్ దారులందరికి నేరుగా 1వ తేదీనే పింఛన్ పంపిణీ చేయటం తథ్యమని గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఎన్నికల ప్రచారంలోభాగంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి వలంటీర్ పింఛన్ ఇచ్చేవారని, చంద్రబాబు కుటీల రాజకీయాల వల్ల , కోర్టును అడ్డం పెట్టుకుని అడ్డుపడ్డారన్నారు. వలంటీర్లను విధులు నిర్వహించకుండా ఆపించడంతో పింఛన్ పంపిణీ కార్యక్రమం అస్తవ్యస్థంగా మారిందన్నారు. ఖచ్చితంగా ఒక నెలలో పింఛన్ దారులకు నేరుగా పింఛన్ ఇంటికి వస్తుందని వలంటీర్లందరూ తమ పరిధిలో ఉన్న పింఛన్ దారులకు భరోసా కల్పించాలని కోరారు. అవ్వాతాతలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లకు పింఛన్ దారులకు భరోసా కల్పించాలన్నారు. రాబోయేది తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ప్రతి ఒక్కరికీ ఒక నెలలో పింఛన్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు, డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, ఎండీ గఫార్, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, మస్తాన్‌వలీ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన ఆత్మీయ సమావేశానికి హాజరుకండి

వైఎస్సార్‌సీపీ ఎస్‌టి రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్



మాట్లాడుతున్న హనుమంతునాయక్

మాచర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గిరిజనులకు చేసిన మేలు ఏనాటికీ మరువలేనిదని వైఎస్సార్‌సీపీ ఎస్‌టి రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో ఆదివారం జరగనున్న గిరిజనుల ఆత్మీయ సమావేశం సందర్భంగా వారు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2014 నుంచి అధికారంలో ఉన్న చంద్రబాబు గిరిజనులను అన్నిరకాలుగా మోసగించారన్నారు. చివరికి గిరిజన కార్పొరేషన్, కమిషన్ ఏర్పాటు చేయకుండా గిరిజన హక్కులను కాలరాశారన్నారు. అందుకు భిన్నంగా సీఎం జగన్ అధికారంలోకి రాగానే ప్రతి గిరిజన తండాలో సచివాలయాలు, గిరిజనులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సమావేశంలో పల్నాడులో నాలుగు సార్లు విజయకేతనం ఎగురవేసి ఐదో సారి గెలవబోతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, బీసీల ఆశా జ్యోతి అనిల్‌కుమార్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని నిరూపిస్తామన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘ నాయకులు శ్రీను నాయక్, రంగానాయక్, స్వతంత్రనాయక్, అంజనీ కుమార్, సభావత్ రవికుమార్, రమావత్ మాద్యా నాయక్, ఎంపీటీసీ కేశా నాయక్, సంతోష్ నాయక్, బాణావత్ రాము నాయక్ తదితరులున్నారు.

గిరిజనుల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ కృషి

ఎమ్మెల్యే పీఆర్కే సతీమణి పిన్నెల్లి రమాదేవి



దావుపల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే సతీమణి రమాదేవి

వెల్దుర్తి: వెఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉండి ఐదేళ్ళు ప్రజలు, పేద మహిళలు ఎంతో మేలు చేశారని, అటువంటి నాయకుడిని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మీ పై ఉందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని దావుపల్లి తండా, కుంకుడు చెట్టు తండ, సేవా నాయక్ తండా, వజ్రాలపాడు, పాపిరెడ్డి కుంట తండా, హనుమాపురం, రామచంద్రాపురం తండాలలో మండలపరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమాదేవి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్ గిరిజనుల పట్ల ప్రత్యేక అభిమానంతో వారి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. మొదటి నుంచి గిరిజన వర్గాలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వజ్రాల మల్లయ్య, మోదుగుల వెంకటరెడ్డి, పిన్నెల్లి వెంకటరెడ్డి, భూమిరెడ్డి రామాంజిరెడ్డి, చపారపు లచ్చిరెడ్డి, చిన్ని నాయక్, అంజినాయక్, హనుమంతునాయక్, మంత్రునాయక్, నాగేశ్వరరావు నాయక్, కొండలు, గంటాలు, అంకులు, దాసు, సీమోను, లింగాల రాఘవాచారి తదితరులున్నారు.

పీఆర్కే విజయం కోసం ఎమ్మార్‌పీఎస్ నాయకుల ప్రచారం



పీఆర్కేకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్‌పీఎస్ నాయకులు

కారెంపూడి: ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే)ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మార్‌పీఎస్ నాయకులు మండలంలోని చినగార్లపాడు, కాచవరం, ఇనుపరాజుపల్లె, గాదెవారిపల్లె, చినకొదమగుండ్ల, ఒప్పిచర్ల గ్రామాలలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ చరిత్రలో మాదిగలకు అత్యధిక పదవులు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు పీఆర్కే ప్రోత్సాహం ఇచ్చారని మాదిగల అభ్యున్నతికి చేయూతనిస్తున్నారని ప్రజలకు వివరించారు. పీఆర్కేతో పాటు ఎంపీగా పోటీ చేస్తున్న పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ను కూడా గెలిపించుకోవాల్సిన అవసరాన్ని తమ సామాజిక వర్గానికి వివరిస్తూ వారు ప్రచారం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి ఎంతైనా అవసరమని ప్రజలకు వివరించారు. మాచర్లలో 5వ తేదీ మధ్యాహ్నం మానుకొండ కల్యాణ మండపంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఉందని కార్యక్రమానికి ఎమ్మార్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరీశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ వస్తున్నారని అందరూ తప్పక హాజరు కావాలని ఎమ్మార్‌పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పేరుపోగు రామయ్య కోరారు.ఎమ్మార్‌పీఎస్ వివిధ హోదాల నాయకులు పేరుపోగు సాగర్, మాచర్ల ప్రేమయ్య, పి చిన ఏసోబు, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి పాటుపడిన సీఎం జగన్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతునాయక్

వెల్దుర్తి: గిరిజనుల బతుకుల్లో వెలుగునింపింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డేనని వైఎస్సార్‌సీపీ ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరాంపురం తండా, కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డిలకు మద్దతు పలికి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ పథకాల ఫలాలు పారదర్శకంగా ఇంటి గడప దగ్గరకే వైఎస్సార్‌సీపీ అందిస్తుందన్నారు. సీఎం జగన్ ఆయా వర్గాల ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం పొందగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కేతావత్ బాలునాయక్, మాజీ సర్పంచ్‌లు పాండునాయక్, హనుమానాయక్, లక్ష్మానాయక్, బాలాజి నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగులు నాయక్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు సభావత్ రవినాయక్, సర్పంచ్ కె శ్రీను నాయక్, జిల్లా అటవీ హక్కుల కమిటీ సభ్యుడు రంగానాయక్, మాద్యానాయక్, సక్రూనాయక్, మేరాజోత్ గోవింద్‌నాయక్, ఎంపీటీసీ కేలా నాయక్ తదితరులున్నారు.